(స్కెచ్)

# "నాలో నేను"

రచన: జయసత్యవతీదేవి

"ఫక్కున తెల్లవారింది. ప్రతి రోజులాగే. రోజు గడవాలంటే ఒక యుగంలా యుంటుంది. అయినా ఇలాంటి ఎన్ని రోజులు సంవత్సరాలు గడిచిపోలా? ఎన్ని వసంతాలు చిగురించి నవోత్సాహంతో ముందుకు పోలా. ... అయినా ఏదో మూగబాధ "రోజు" గురించి తెల్లవారితే చాలు ఎలా గడుస్తుందన్నదే బాధ.

పాలవాడి కేకతో మళ్ళీ ప్రపంచంలోకి...

◆ ◆ ◆

"కేర్" మంటూ పక్కింటినుండి పాపాయి ఏడుపు వినబడింది తల్లి శ్యామల ఏదో సముదాయిస్తుంది పిల్లవాణ్ణి చిన్నగా నవ్వుకున్నాను. ఎనిమిది నెలలనుంచి భరిస్తున్న మా బాబును ఊహించుకుంటూ ....

ఉదయం పది గంటలకు మా వారు ఆఫీసుకు వెళ్ళిపోయారు. దీంతో ఒక అధ్యాయనం ముగిసినట్లయింది.

◆ ◆ ◆

"వంటయిందా వదినా? ..." ఏమిటో? నేను ఈ చిన్న పిల్లలను సముదాయించలేక చస్తున్నాను. ... అవును ... వంట్లో ఎలా ఉంది ... నెలలుండూ ... ఇంకో నెలపోతే ఆ వచ్చే నలుసుతో నీకు తెలుస్తుందిలే. ... మావాడు అల్లరితో చంపుతున్నాడు. ... ఈ రోజు బడికి సెలవట కదా ...? ... ఒక గరిటెడు కాఫీపొడి ఉంటే ఇద్దూ సెలగాగానే యిస్తాను ..." అంటూ ఏదో సణుగుతుంది పక్కింటి శ్యామలమ్మ. ఇంతకీ ఆమెగారు వచ్చినపని కాఫీపొడి అన్నమాట, మళ్ళీ వస్తుందన్న ఆశ లేకుండగా ఇచ్చేశా.

"వస్తానమ్మా ... (?) ... మళ్ళీ పంపిస్తాలే ..." అంటూ వెళ్లిపోయింది. మళ్ళీ ఏవో ఆలోచనలు ...

చైనా అణ్వస్త్ర పరీక్షలు జరిపించడం, జయప్రదం కూడా అయ్యాయట ... ఇంకేముంది జీవితాలు ఎప్పుడు ఎగిరిపోతాయోననిపిస్తుంది.

◆ ◆ ◆

"దొంగ ముండా ... ఎప్పుడు నన్నేడిపించుకతింటావేమే ... నడువు ... ఇక్కడికి నుండి" అంటూ చావబాదేస్తుంది శ్యామలమ్మ తన బిడ్డని.

పరుగెత్తుకుంటూ నా దగ్గరకు వచ్చింది ... అమాయకమయిన ఆ సాలుగేళ్ల చిన్న ముఖం. ఈ కుళ్లు ప్రపంచానికి అతీతంగా ఉందనిపించింది. ఏళ్లు పైబడిన కొద్ది, ఈ శరీరానికి ఎన్ని ఆశలు, ఆశయాలు. తీరని ఆశలతో, సంతృప్తి చెందని ఆశయాలతో జీవిత గమనాలనే మార్చివేస్తున్న ఈ వయసు ... అయ్యో! ... ఇలాగే ఉండిపోగూడదా అనిపించింది. ఆ పిల్లను చూస్తుంటే ... కాని ఆ చిన్ని మనసులో అలా ఉంటుందా? ... ఉండదు ... తనూ మనలాగే పెద్దగా పెద్దగా వుంటే తనని కొట్టేవారెవరూ ఉండరని ...

◆ ◆ ◆

తలుపు చప్పుడుతో బాటు

" అమ్మగారు ..." అంటూ ప్యూన్ కేక.

"క్యారియర్ కొద్దిగా జాగ్రత్తగా తీసికెళ్ళరా ... మజ్జిగ చల్లిపోకుండగా" అన్న నా హెచ్చరికతో ఆలోచనల సుదూరయులో నున్న కీరాతాములు మెల్లగా అందుకొని "సాయంత్రం- కొంచెంగా ఆలస్యంగా వస్తానన్నారమ్మా - అయ్యగారు" అంటూ సణిగాడు. సాయంత్రం వ ... లో లీనమవుతారో, లేక సినిమా చూస్తారేమో లేకయింకెక్కడికయినా... "వెళ్తున్నానమ్మా..." అంటూ ప్యూన్ వెళ్ళిపోయాడు నా ఆలోచనలు అలల కడలిగా మారిపోయినవి.

... నా దృష్టి గోడ గడియారం వైపు మళ్ళింది. రెండు ... అమ్మో! రెండయిందనుకుంటూ ఏవో ఏవో మునిగిపోయినట్టుగా లేచాను.

రోజులో మొదటి అధ్యాయం ముగిసింది. అబ్బా! ఇంకా పది గంటలు గడవాలన్నమాట ఈరోజు పూర్తికావటానికి ... అన్నీ సర్దేసి కూర్చున్నాను. ... మళ్లీ ఏవో ఆలోచనలు... ఈజీవికి యింతే అన్పించింది.

◆ ◆ ◆

కృష్ణమూర్తి ఉత్తరం చేరింది. జీతాలు అయిదు రూపాయలు పెంచినట్టు వ్రాశాడు. ఏమిటో? ఈ కరువు రోజుల్లో అయిదు కాదు. పది పెంచినా - చాలవు. ఆకలి రాజకీయోపన్యాసాల మధ్య నలిగిపోతున్నది. 20వ శతాబ్దపు భారతదేశపు మనిషి జీవించటం కష్టమవుతున్నది, అంటూ ఏవేవో వ్రాశాడు. వాడు స్వతహాగా మంచి మనిషి. కాని మరదలు మాటలు విని వేరుపడ్డాడని నేను చెప్పుడు మాటలవల్ల విన్నాను. ఈరోజుల్లో ఎవరి జీవితాలు వాళ్ళు గడుపుకోవటం మేలనిపిస్తుంది. ఒకరి జాలి, దయలపై ఆధారపడకుండా స్వతంత్ర జీవనం గడపాలనిపించిందా క్షణం.

◆ ◆ ◆

సాయంత్రం ... శ్యామల భర్తని ఆదరబాదరగా టాక్సీలో తీసుకొచ్చేశారు ఆఫీసు నుంచి.

"ఏమిటేమిటంటే ..."

"గుండె నొప్పి వచ్చింది ... మరేం ఫర్వాలేదు ..." అంటూ శ్యామలమ్మ నిండుగా చూసుకుంది తన పసుపు కుంకుమాన్ని.

"అలా గుడ్లప్పగించి చూస్తూ నిలబడతావేమే ... డాక్టరు గురించి కబురంపు ... ...

(తరువాయి 20 వ పేజీ)

## ★ నాలో నేను ★

(8 వ పేజీ తరువాయి)

అబ్బబ్బ ... నా ప్రాణాలు పోయేవరకు .. ఏడిపించుక తింటారే ... మీరు" అంటూ అరిగాడు గుండెజబ్బు మనిషి

ఒకరు డాక్టరు గుటించి పరుగెత్తారు.

... వచ్చేలోపునే సాగించేశాడు ఈ సంసారయాత్రని...గొల్లుమన్నారు... శ్యామలాంబ కుటుంబం మొత్తం.

ఎంత విచిత్రం ! ... పోతూ పోతూ ... భార్యని తిట్టి పోయాడు. ఎంత తాపత్రయం ? ఈ సంసారంపై ... మానవునికి.

తను ఉన్నంత కాలం దర్జాగా బ్రతకాలంటాడు. తన గొప్పతనాన్ని ఏదో రూపంలో వ్యక్తపరుస్తుంటాడు. కాని ఈ శరీరంలోని ఆత్మ నశించిందంటె ... ఏదీచేయలేక ... నిస్సహాయస్థితిలో నుంటాడు ఆ నిస్సహాయ స్థితియే ... మరణించటం అంటే.

◆ ◆ ◆

ఏడుపులు, బాధలు వీటితోబాటు శవాన్ని తీసికెళ్లేందుకు ఒకరు చెప్పేది, ఒకరికి నచ్చక పోట్లాటలు. అంతా గందరగోళంగా, గుండెల్లో గుబులుగా వుంది. మరి ఈయన ఇలాంటి సమయాల్లోనే యింట్లో ఉండరు. ఆ ఆలోచనతోబాటు కొద్దిగా వళ్ళు జలదరించింది. అయినా ... ఈయన ఎక్కడికెళ్లి వుంటారబ్బా ! ... తొందరలో సరిగ్గా వస్తున్నారో లేదో, మరి యీయన ఒకరేవరన్న అంటె మాట పడడు. ఎవరితో నయినా పోట్లాడుతున్నాడో ? అయ్యో... అయినా అలా జరిగివుండదులే. ఆఫీసులో పనిగా ! వెంకటేశ్వర పటానికి నమస్కరించా.

◆ ◆ ◆

శ్యామలమ్మని కొద్దిగా ఓదార్చి వచ్చేటప్పటికి నాకే దుఃఖం వచ్చేసింది. ఏం చేస్తాం ? అంతా అదృష్టం.

2 గంటలు రాత్రి అంతా నిశ్శబ్దం. ఎవరో పిల్చి లేపినట్టుగా లేచాను. ప్రక్కలో వారు లేరు. ఎందుకో భయమేసింది. మరీ ఒంటరిగా ఉన్నాననుకునేసరికి ఒళ్లు వణకడం ప్రారంభం అయ్యింది.

"అమ్మగారు ... " తలుపు చప్పుడుతో బాటు ప్యూన్ గొంతు

ఏమిటీ ఈయన రానట్టేనా లేక ఏమైనా అయిందా .. బస్సు యాక్సిడెంటు కాలేదు కదా ఎవరో గొంతు నులిమేస్తున్నంతగా బాధ వేసింది. అయినా ఛీ .. యిలాంటి ఆలోచనలు వస్తున్నాయేంటీ ... ? ..

"అమ్మగారు .."

లేచి వెళ్ళి తలుపు తీశా.

"ఏమయిందిరా ..." అంటూ ఆత్రంగా అడిగా.

"అయ్యగారు హైదరాబాదు క్యాంప్ వెళ్లారమ్మా. మీతో చెప్పమన్నారు. రేపు సాయంకాలానికల్లా తిరిగి వచ్చేస్తారు" అనేప్పటికి కొంత బరువు దిగిపోయినట్లనిపించింది.

"రేపు ఉదయం వస్తానమ్మా ... ఏమన్నా కావలిస్తే తీసుకరావడానికి" అంటూ వెళ్ళి పోయాడు ప్యూన్.

ఎందుకో మనసంతా తేలికగా అనిపించింది. వెళ్ళి అలా మంచంమీద నడుము వాల్చాను.

---

# వేలం ప్రకటన

మ॥ చోడవరం డి॥ మున్సబు కోర్టులో

**Os. 95 / 63 E. P. 580 / 64**

జనపరెడ్డి అప్పలస్వామి — వాది

AND

గుమ్మడు అప్పలస్వామినాయుడు, ఎల్లరకు — ప్రతివాదులు

విశాఖపట్నం శృంగవరపుకోట సబు డి॥ లక్కవరపుకోట తలారి గ్రామంలో యున్నటువంటిన్నీ ప్రతివాదులకు హక్కు అనుభవములుగల పల్లం భూములను పయికోర్టువారి ఎదుట 7-6-65 తేదీన పగలు 11 గంటల నుండి వేలం వేయబడును. కావలసినవారు పాడుకొనుటకు గాను యిందుమూలముగా తెలియపర్చడమైనది.

వేలం కాబోయే ఆస్థి వివరములు

| వరుస నెం. | పట్టా నెం. | సర్వే నెం. | విస్తీర్ణం | కోర్టువారి మధింపు |
|---|---|---|---|---|
| 1 | 204 | 51/4 | య 0-36 ట్లు | రూ 1080-00 |
| 2 | 87 | 57/3 | య 0-36 ట్లు | రూ 1080-00 |
| 3 | 99 | 18/12 | య 0-37 ట్లు | రూ 1110-00 |
| 4 | 179 | 48/1 | య 0-47 ట్లు | రూ 1410-00 |
| 5 | 87 | 48/5 | య 0-09 ట్లు | రూ 270-00 |

పైన వివరించిన మధింపులతో వేలం వేయబడును. ఇంకనూ పూర్తి వివరములు వాది ఎడ్వకేటుగారి ఆఫీసులో తెలియపర్చడం అగును.

మంధా సుందర రామారావు
వాది తా॥ అడ్వకేటు